తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం 27 మే 2026 | పేజీలు : 8


## విద్యార్థుల్లో టెక్నాలజీ నైపుణ్యాల పెంపుకు ఏ 1 & రోబోటిక్స్ శిక్షణ దోహదం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



- గ్రామీణ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించడం లక్ష్యం
- ఏ 1రోబోటిక్స్ రంగాల్లో విద్యార్థులు రాణించేలా ప్రత్యేక శిక్షణ

**పెద్దపల్లి,మే 26(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ1),రోబోటిక్స్ మరియు డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి నిర్వహించిన "సూపర్ సమ్మర్ కంప్యూటర్,(ఏ1),రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్" ఎంతో దోహదపడిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు.టి-ఫైబర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 26 వరకు నెల రోజులపాటు మంథని, పెద్దపల్లి, రామగుండం,సుల్తానాబాద్ కేంద్రాలలో నిర్వహించగా, మొత్తం 312 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో ఆరు రోజుల పాటు కంప్యూటర్, ఏ1, రోబోటిక్స్ మరియు డిజిటల్ స్కిల్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "పెద్దపల్లి జిల్లా ఏ 1ఀ రోబోటిక్స్ స్టూడెంట్ షోకేస్-2026" లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఏ , రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో రా ణించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేసి సత్కరించారు. జిల్లా పరిపాలన అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఓసీపీల్లో షిఫ్ట్ సమయాలు మార్చండి

○ ఓసీపీ-5 గని మేనేజర్‌కు వినతిపత్రం.. ○ ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్..

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి ఓసిపిలలో..వివిధ విభాగాలలో తీవ్రమైన వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్మికులకు షిఫ్ట్ సమయాలలో మార్పులు చేయాలని, జాగ్రత్త చర్యలు అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్‌జి-1 బ్రాంచి ఆధ్వర్యంలో ఓసిపి-5 గని మేనేజర్‌కు వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన వేసవి వేడి పరిస్థితుల కారణంగా ఓపెన్‌కాస్ట్ గనులు..వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులు విధి నిర్వహణ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత, పని పరిస్థితులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల రక్షణ,సంక్షేమం కోసం యాజమాన్యం తక్షణమే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యంగా అత్యధిక వేడి సమయంలో పని చేయకుండా ఉండేందుకు షిఫ్ట్ సమయాలలో మార్పులు చేయాలన్నారు.పని ప్రదేశాలలో తగినంత తాగునీరు, చల్లని నీటి సదుపాయాలు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఎల్లాగౌడ్ పిలుపునిచ్చారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కార్మికులకు తగిన విశ్రాంతి కల్పించాలన్నారు.అవసరమైన చోట్ల షెడ్లు, విశ్రాంతి ఆశ్రయాలు, ఇతర వేడి రక్షణ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి తీవ్రమైన వేసవి పరిస్థితుల సమయంలో గతంలో కూడా యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత తీవ్ర ఉష్ణ పరిస్థితుల నుండి కార్మికులను రక్షించేందుకు తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు.సి అండ్ ఎండికి లేఖ రాసి, ఓసిపి-5 గని మేనేజర్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు మాదన మహేష్, బోగ సతీష్‌బాబు, భక్తి శ్రీనివాస్, ఎడవెల్లి రాజిరెడ్డి, సదయ్య, సునిల్‌బాబు, ఉదయభాను, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

○ కోతలు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలి.. ○ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది..



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గ పరిధిలోని బసంత్‌నగర్ గణపతి రైస్ మిల్లులో నిల్వ ఉంచిన రైతుల వడ్లను వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అధికారులకు సూచించారు. మంగళవారం రైస్ మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ నిల్వ ఉన్న వడ్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైస్ మిల్లు యజమానితో మాట్లాడి, రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని కోరారు.ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరిగితే రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## భేదాభిప్రాయాలు వీడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్

○కామారెడ్డి పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్‌లో ఘనంగా పీఏసీ సమావేశం

○ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గానికి బాధ్యతల అప్పగింత



**కామారెడ్డి ప్రతినిధి, మే 26 (జనంసాక్షి)** కామారెడ్డి పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీఏసీ సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ అలీ,తో పాటు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించి, నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులకు ప్రమాణ స్వీకారం చేయించి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. అలాగే వారికి నియామక పత్రాలను అందజేసి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి సంస్థాగతంగా మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ వ్యక్తిగత భేదాభిప్రాయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు, అవకాశాలు లభించాయని, అవకాశం రాని వారు నిరుత్సాహపడాల్సిన

మిగతా 3లో

## చెరువులను కబ్జాబ్ చేస్తే ఖబర్దార్

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే

○చెరువులు కబ్జాకు గురి చేస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

○ నల్ల మట్టి తవ్వకాల పేరుతో శిఖం భూములు కబ్జా చేస్తే చర్యలు

○ చట్టానికి లోబడి పనిచేయాలని హితవు

○ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పనని హెచ్చరిక

○ అక్రమ తవ్వకాల పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం



**నిజామాబాద్ రూరల్ (జనంసాక్షి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నల్ల మట్టి తవ్వకాల పేరిట చెరువు శిఖం భూముల కబ్జాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నల్ల మట్టి తరలింపు పేరుతో కొంతమంది దానిని దుర్వినియోగం చేస్తూ.. నల్లమట్టి తవ్వకాలు జరిపి చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి వారి సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ తదితర శాఖల అధికారుల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయబడతాయన్నారు.ఎవరు కూడా చట్టాన్ని ఉల్లంఘించి పనులు చేయవద్దని అలా చేస్తే చట్టపరమైన చిక్కులు ఎదుర్కోక తప్పదని సూచించారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్, మైనింగ్, పోలీసు, శాఖల అధికారులకు నిరంతర పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. సహజవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## మదర్ స్వాముల రాములవారి గుట్టపైకి సిసి రోడ్ ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ వినతి



**గంభీరావుపేట మే 26( జనం సాక్షి):** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు హనుమంత రెడ్డి. వేణు. తెలంగాణ రాష్ట్ర వాక్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని కలిసి గ్రామంలో చరిత్ర కలిగిన మదర్ సాముల రాములవారి గుట్ట పైన వెలసిన స్వాములను దర్శించుకునేందుకు గ్రామస్తులతోపాటు ఇతర జిల్లాల మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు ప్రతి ఏటా గ్రామస్తులు అందరం కలిసి ఉత్సవాలు నిర్వహిస్తామని దాతల సహకారంతో గుట్ట పైకి మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకొని మదర్స్ స్వాములను రాములవారిని దర్శించుకుంటున్నాము. గుట్ట పైకి సిసి రోడ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ని కోరగా దానికి సానుకూలంగా స్పందించారు. త్వరలో సిసి రోడ్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆయనను గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి. హనుమంత రెడ్డి వేణు కలిసి శాలువాతో సత్కరించారు.

## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




**ఉమ్మడి మేడిపల్లి, మే 26 (జనంసాక్షి):** జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో మేడిపల్లి మరియు భీమారం మండలాల్లోని ముస్లిం మత పెద్దలతో మేడిపల్లి ఎస్సై స్టేషన్లో బక్రీద్ పండగ ను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి మేడిపల్లి మండల ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఆవుల అక్రమ రవాణా, గోవధ నిషేధం గురించి వివరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**గన్నేరువరం, మే 26 (జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మహిళా వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ మాంకాళి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన అనేక అంశాలు, చట్టంలో పొందుపరచిన అంశాలను గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. జంగపల్లి గ్రామాన్ని బాల్య వివాహాల నిర్మూలన గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అమ్మాయిలకు 18 సంవత్సరాలు వయస్సు నిండిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత వివాహం జరిపించాలి. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ అంగన్వాడీ టీచర్లు రజిత, సరోజన, ఆశ వర్కర్లు ఏఎన్ఎం మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పది రోజుల వ్యవధిలో మూడోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

- సామాన్యుడి సంపాదనను కేంద్రం లూటీ చేస్తోందని.
- చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ.

**చిగురుమామిడి మే26(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లో పత్రికా సమావేశంలో బోయిని వంశీకృష్ణ గారు మాట్లాడుతూ...ఎన్నికలు పూర్తైన వెంటనే పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని ఆరోపించారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం అన్ని నిత్యావసర వస్తువుల ధరలపై పడుతూ మధ్యతరగతి, పేద ప్రజల జీవనాన్ని మరింత భారంగా మారుతున్నారు. రైతు నుంచి ఆటో డ్రైవర్ వరకు ప్రతి వర్గం ఈ ధరల



పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. "అచ్చే దిన్" పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు "భారాల దిన్" చూపిస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, పెంచిన ఇంధన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుని ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ ఆందోళన కేకే మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్ మే 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం పెట్రోల్ , డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు దిగింది. ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి , రాజీవ్ గాంధీ విగ్రహం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ఆటోను తాడుతో లాగుతూ పెరుగుతున్న ఇంధన ధరల భారం సామాన్యులపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సామాన్య రైతులపైన అధిక భారం పడుతుంది. నిరుపేద రైతు వ్యవసాయం చేసుకోకుండా ఇబ్బందులకు గురవుతాడు కేంద్ర ప్రభుత్వ



విధానాలను తీవ్రంగా విమర్శించారు. ప్రజలపై అదనపుభారంమోపేనిర్ణయాలనుఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల ప్రజలు రైతులు తదితరులు అధిక సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని విహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

**బోధన్, మే 26 ( జనంసాక్షి ) :** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ, వికలాంగులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 4 వేల నుండి 6వేల రూపాయలను వితంతువులకు, వృద్ధులకు చేయూత పెన్షన్ దారులకు అందరికీ అందిస్తానని నేడు మోసం చేయడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులను అర్హత కలిగిన వారికి ఉద్యోగాలు ఇస్తానని, ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు అందరికీ అమలు చేస్తానని, దివ్యాంగులకు ఆడవాళ్ళలాగా ఇచ్చినట్టు



బస్సులో ఫ్రీ ఇస్తానని చెప్పి ఇప్పుడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి దివ్యాంగులకు అమలు చేస్తానన్న వాగ్దానాలను నెరవేర్చాలని సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు.

## అక్రమ ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, మే -26 ( జనం సాక్షి )** కరీంనగర్‌లో అకాడమీల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలని (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలో కొన్ని కోచింగ్ అకాడమీలు ఇంటర్మీడియట్ బోర్డు అనుమతులు లేకుండానే యథేచ్ఛగా అడ్మిషన్లు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా ఆకాష్, బన్సాల్, రాంక్ ఫోర్డ్ వంటి అకాడమీలు తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాయని మండిపడ్డారు. ఈ అకాడమీలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను గుర్తింపు పొందిన ఇతర ప్రైవేట్ కళాశాలల్లో ఎన్‌రోల్ చేయించి భారీ కమిషన్లు దండుకుంటున్నాయని విమర్శించారు. దీంతో తాము అసలు ఏ కాలేజీలో చదువుతున్నామో కూడా తెలియని పరిస్థితి విద్యార్థుల్లో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ అకాడమీ నిర్వాహకులు




చట్టాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమంగా విద్యార్థులను చేర్చుకుంటున్న ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అకాడమీల ముట్టడితో పాటు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఆవసంపల్లి వినయ్, సహాయ కార్యదర్శి దుర్గం భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సన్నీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# భేదాభిప్రాయాలు వీడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

అవసరం లేదని, రాబోయే రోజుల్లో వారికి కూడా తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ ఆస్తి అని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కీలకంగా పనిచేయాలని అన్నారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు. నాయకత్వం అందరికీ అందుబాటులో ఉంటుందని, పార్టీ అభివృద్ధే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత




బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాలతో ఎదిగిన పార్టీ అని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు



గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ .గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసిలాల్ , పల్లె రమేష్ గౌడ్, రాజా గౌడ్, అంకం కృష్ణారావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, పాత రాజు, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, యాదవ్ రెడ్డి, అనంత రెడ్డి, తిరుమల్ గౌడ్, సి డి సి చైర్మన్ ఇర్షాద్, పండ్లరాజు, గంప ప్రసాద్, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు

**జమ్మికుంట, మే 26 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి బోళ్ల సదానందంపై అవినీతి,అక్రమ వసూళ్లు,అధికార దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని టీజేఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికకిళ్ల భానుచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు య గ్గని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ని కోరమన్నారు.బోళ్ల సదానందం గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ ఉద్యోగాల కల్పన, జీతాల పెంపు, పరిపాలనా పనుల పేరుతో కార్మికులు, సామాన్య ప్రజల నుండి భారీ మొత్తంలో అక్రమ వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు.ఇప్పటికే ఆయనపై గతంలో విజిలెన్స్ విచారణలు, ఏసీబీ దాడులు జరిగినట్లు ప్రజల్లో ప్రచారం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అయినప్పటికీ కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించాడనే ఆరోపణలు వస్తున్నా సంబంధిత అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందని పిర్యాదు లో పేర్కొన్నారు.ఇటీవల మున్సిపల్ చెత్త వాహన డ్రైవర్ల జీతాల పెంపు పేరుతో ఒక్కో డ్రైవర్ వద్ద రూ.80 వేల వరకు లంచాలు వసూలు చేసినట్లు ఓ కౌన్సిలర్ డ్రైవర్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఆరోపణలు వినిపించాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎలాంటి అర్హతలు లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని శానిటరీ ఇన్స్పెక్టర్‌గా కొనసాగించడం వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిర్యాదులో ఆరోపించారు.ఈ నేపథ్యంలో బోళ్ల సదానందం ఆస్తులు,ఆదాయ వనరులు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరపాలని, గతంలో జరిగిన దర్యాప్తుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని, విచారణ పూర్తయ్యే వరకు విధుల నుండి సస్పెండ్ చేయాలని,





అక్రమ వసూళ్లపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని వారు కలెక్టర్‌ను కోరారు.అలాగే జమ్మికుంట మున్సిపాలిటీలో పారదర్శక పరిపాలన నెలకొనేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజావాణిలో అందిన ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి త్వరలోనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# రైతు డిస్కం నిర్ణయంపై ప్రభుత్వాన్ని ఎండగట్టిన లోక బాపు రెడ్డి

**కథలాపూర్, మే 26(జనంసాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో పాలుగొని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ రంగం ఒక సేవారంగమని, దానిని రాజకీయ ప్రయోగాల కోసం ఉపయోగించకూడదని ఆయన అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కూడా విద్యుత్ అంశాల్లో తప్పిదాలు చేయడంతో ఓడిపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తోందని వ్యాఖ్యానించారు.విద్యుత్ రంగం అభివృద్ధి బి ఆర్ ఎస్.పాలనలోనే గణనీయంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ మూలాధారమని, నిరంతర విద్యుత్ సరఫరా లేకపోతే వ్యవసాయం నిలబడదని ఆయన స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్లపై కేంద్ర ఆదేశాలను గతంలోనే అసెంబ్లీలో వ్యతిరేకించామని, రైతులపై అదనపు భారం మోపకూడదని తమ పార్టీ స్పష్టం చేసిందని తెలిపారు.రైతు డిస్కం ఏర్పాటు నిర్ణయంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం ప్రస్తుతం విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఈ ఆర్ సి ) పరిధిలో ఉండగా ముందే అమలు తేదీ ప్రకటించడం ఆశ్చర్యకరమని అన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా, అసెంబ్లీ చర్చ లేకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం తగదని పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థలను బలహీనపరచి, వాటిని ప్రైవేటీకరణ వైపు నడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. విద్యుత్ రంగంలో వేల కోట్ల పెట్టుబడులు ఉన్నాయని, వాటిని కాపాడకుండా కొత్త డిస్కం ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు.అధిక ఖర్చుతో కూడిన థర్మల్ విద్యుత్‌ను రైతు డిస్కంకు కేటాయించడం తప్పు నిర్ణయమని విమర్శించారు. ఈ చర్యలు కొనసాగితే రాష్ట్రం బషీర్ బాగ్ ఘటనల వంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్న హెచ్చరిక కూడా చేశారు.రైతు డిస్కం ప్రతిపాదనను ఈ ఆర్ సి.వెంటనే తిరస్కరించాలని, దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వారి వెంట పురుకుటపు గంగారెడ్డి, ముస్కు శ్రీనివాస్, గడ్డం శేఖర్ రెడ్డి,కరిపెల్లి అంజయ్య,దమన్నపేట దేవయ్య తదితరులు ఉన్నారు.





**శ్రీ రేణుక ఎల్లమ్మ జమతగ్నిలా కళ్యాణ మహోత్సవానికి**

**హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**గంభీరావుపేట మే 26( జనంసాక్షి);** గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల మహారాజుల ఆలయ వార్షికోత్సవంసందర్భంగా మంగళవారం రోజు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా మూడు రోజులపాటు వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు పోచమ్మ బోనాలు, రెండో రోజు, ఎల్లమ్మ తల్లి బోనాలు, మూడో రోజు కళ్యాణ మహోత్సవం అనంతరం గావు పట్టు కార్యక్రమం చేపట్టారు అమ్మవారిని దర్శించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి విచ్చేయగా గౌడ సంఘ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువలతో సత్కరించారుఅనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిశెట్టి తిరుపతి, మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గౌడ సంఘ అధ్యక్షులు, ఆలయ కమిటీ, బిక్షపతి గౌడ, గడ్డమీది వెంకటస్వామి, గౌడ్ గున్నాల శ్రీనివాస్ గౌడ్, బాల గౌడ్, భూమా గౌడ్, వెంకటస్వామి గౌడ్,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గంగి స్వామి, అక్క పెల్లి బాలయ్య, శేఖర్,సభ్యులు, గౌడ కులస్తులు గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి అందజేత

**కథలాపూర్, మే 26(జనంసాక్షి)** గత సంవత్సరం క్రితం తనయొక్క మొబైల్ ఫోన్ పోయినదని దేశవేణి రాము తాండ్రియాల గ్రామానికి అను ఆతడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, అట్టి ఫిర్యాదును సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేయగ ఈరోజు అట్టి సెల్ ఫోన్ రికవరీ కాగా, దానిని బాధితునికి అందజేసినట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలోని ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకొన్న ఎడల సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసిన లేదా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అట్టి సెల్ ఫోను ఆచూకీ కనుకుంటామని తెలిపినారు.




## పంట పొలాల వరి కొయ్యలను, పంట వ్యర్థాలను కాల్చవద్దు: ఎస్సై కథలాపూర్

**కథలాపూర్, మే 26(జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని రైతులకు తెలియజేయునది విషయం సీఐ లక్ష్మినారాయణ సూచన మేరకు ఎస్ ఐ రవి కిరణ్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వేసవికాలంలో పొలాల వరి కొయ్యలకు, వ్యర్థాలకు నిప్పు పెట్టడం వలన ఇతర రైతులకు చెందిన పైపులు, సర్వీస్ వైర్లు, మోటార్స్ కాలిపోవడం మరియు ఇతర తోటలకు మంటలు వ్యాపించి గౌడ కులస్థుల యొక్క ఈత చెట్లు కూడా కాలిపోవడం జరిగి వేల రూపాయల నష్టం మరియు వల్ల ఉపాధి కొల్పావడం జరిగి బాధని కలిగిస్తుంది. కావున రైతులు పంట పొలాలకు నిప్పు అంటించకుండ వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అట్టి ఎండు గడ్డిని ఎలా తీసివేయాలో, ఏం చేయాలో తెలుసుకొని లేదా వర్షాలు పడ్డాక శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని తెలియజేయడమైనది. ఇకముందు ఎవరైనా వరి పొలాలకు నిప్పు అంటిస్తే, అట్టి అంటించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడునని కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ మరియు కానిస్టేబుల్ ముత్తయ్య,శ్రీను అరుణ్,దినేష్ శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది.



# నీలగిరి తోట బూడిదపాల్



ముస్తాబాద్ మే 26( జనం సాక్షి) ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామ శివారులో 80 ఎకురాల నీలగిరి తోట పది సంవత్సరాల నుండి కాపాడుతూ చేతికొచ్చే సమయంలో వేసవి కాలంలో గుర్తుతెలియని వ్యక్తులు వరి కోయ కాల్ కాలుస్తూ కాలుతూ కాలుతూ. నీలగిరి తోట మంటల్లో పూర్తిగా కాలి బూడిదయింది దాదాపు 50 ఎకరాల నీలగిరి తోట మంటల్లో చిక్కుకుంది. నీలగిరి తోట రైతు జూకంటి హనుమంతరావు. వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ అధికారులు నీలగిరి తోటకు చేరుకొని మండుటెండల్లో ఫైర్ ఇంజన్ అధికారులు మంటను దాదాపు మూడు గంటల సమయం మాటలను ఆర్పడం జరిగింది. అయినా మంటలు ఆగకుండా పూర్తిగా కాలి బూడిదయింది. ప్రభుత్వం నీలగిరి తోట రైతులను ఆదుకోవాలని రైతులు జూకంటి సత్యనారాయణ రావు పెద్ద లింగారావు, చిన్న లింగ రవు ,రాజేశ్వరరావు, జూకంటి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేస్తూ వేల రూపాయలు ఖర్చుపెట్టి చేతి కచ్చే సమయానికి అగ్గిపాలవడ చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ హార్దిక సాయం అందించాలని కోరుతున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలలో రైతులకు వరి కోయకాలు కాల్చొద్దని అవగాహన కల్పించాలి కాల్చడం వలన రైతు నష్టం జరుగుతుందని చెప్పాలి. రైతుల కూడా . అవగాహన కల్పిస్తే రైతులు కాల్చకుండా ఉంటారని అధికారులు వెంటనే ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని కోరారు

## తాళ్ల రామడుగులో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అడుగులు



**సిరికొండ మే 26 (జనం సాక్షి ):** సిరికొండ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన భూ సర్వే పనులను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. గ్రామంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా భూ సర్వేయర్ గంగాప్రసాద్, జీపీఓ అన్సారీ, గ్రామ సర్పంచ్ బాకారం వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ పరిసర ప్రాంతాల్లో భూముల కొలతలు చేపట్టారు. రోడ్డు నిర్మాణానికి అనుకూల మార్గాలను పరిశీలిస్తూ సంబంధిత వివరాలను నమోదు చేశారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామంలో భారీ వాహనాల రాకపోకలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సైతం ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి బైపాస్ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆదుకోండి



**నిజామాబాద్ ( జనం సాక్షి)** ఇందల్వాయి మండలంలోని ఐకెపి కార్యాలయంలో కొనసాగుతున్న ధర్నా కనీస వేతనాలు 26 వేల రూపాయలు నెలకు జీతాలు ఇవ్వాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అర్హులైన వారికి సీసీలుగా గుర్తించాలని ఆరోగ్య బీమా కల్పించాలని 20 లక్షల రూపాయలు సాధారణ బీమా ఆరోగ్య బీమా కల్పించాలని ప్రతి గ్రామ టాప్ సౌకర్యాలు కల్పించాలని సంఘానికి సౌకర్యం కల్పించారు సౌకర్యం కల్పించాలని రద్దు సెర్ప్ నుండి ఐడి కార్డులను ఐడి కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఇందులో భాగంగా వివో ఏ లు ధర్నా కార్యక్రమంలో అధ్యక్షురాలు సరళ కార్యదర్శి కిషన్ కోశాధికారి సువర్ణ సహాయ కార్యదర్శి కవిత ఉపాధ్యక్షులు

# సిరికొండ మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏల సమ్మె కొనసాగింపు



**సిరికొండ మే 26(జనం సాక్షి ):** సిరికొండ మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె రెండో రోజు కూడా కొనసాగింది. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య భీమా, హెల్త్ పాలసీ అమలు, 58 జీవో అమలు చేయడంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాల అభివృద్ధికి సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో పని చేస్తున్న వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్ సింగ్, స్వామి, జ్యోతి, రాంచందర్, రాజేశ్వర్, వరలక్ష్మి, సునీత,వరలక్ష్మి వినోద్,ఐకేపీ వీవోఏ సభ్యులు మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : వ్యవసాయ అధికారి నర్సయ్య

**సిరికొండ మే 26( జనం సాక్షి ):** సిరికొండ మండలంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు మండల వ్యవసాయ అధికారి నర్సయ్య విత్తనాల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని డీలర్లకు సూచించారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ప్యాకెట్లపై ఉన్న గడువు తేదీ, బ్యాచ్ నంబర్, కంపెనీ వివరాలు పరిశీలించాలని తెలిపారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని అన్నారు. అనుమతి లేకుండా విత్తనాలు విక్రయించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు



నాణ్యమైన విత్తనాలు అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలించాలి



**మంథని, ( జనంసాక్షి ) :** బాల్య వివాహాలను నిర్మూలించాలని ఇందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండేవేనా సంధ్య భానేష్ కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లామంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా బాల్యవివాహాలపై అవగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు 21 సంవత్సరాలు నిండిన అబ్బాయిలకు వివాహాలు చేయాలనే చట్ట నిబంధనను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన తల్లి శిశువుకు ఆరోగ్యం ప్రమాదకరమన్నారు. అలాగే కుటుంబ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఈ మేరకు గుంజపడుగు గ్రామంలో అందరి సహాయ సహకారాలతో బాల్యవివాహాలను అడ్డుకోవాలని సర్పంచ్ గ్రామ ప్రజలను కోరారు. పిల్లలను చదివించాలని చట్టాలను గౌరవించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ అరుణ, ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మీ సదానంద, వార్డు సభ్యులు భోగే రాజేశ్వరి, దేవళ్ళ లక్ష్మీ, దొడ్డిపట్ల శంకర్, బోగే సంపత్తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూన్ 5వ తేదీన ఎడపల్లిలో మేకల సంత ప్రారంభం

**ఎడపల్లి మే 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో జూన్ 5వ తేదీ శుక్రవారం నుండి మేకల సంత ప్రారంభమవుతుందని ఈ సంతను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎడపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కందగట్ల రాంచందర్ కోరారు. మంగళవారం ఎడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆయనతో పాటు ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో రోజుల నుండి గ్రామస్తులు ఎదురుచూస్తున్న మేకల సంతకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతి ఇవ్వడం ఎంతో సంతోషదాయకమన్నారు. అయితే మేకల సంతకు సంబంధించి సంతలో వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నందున జీవాలతో రవాణా సౌకర్యం కూడా అనుకూలంగా ఉంటుందన్నారు. అయితే గురువారం బాన్సువాడలో మేకల సంత ఉంటుందని అలాగే శనివారం నవీపేటలో మేకల సంత ఉంటుందని అందువల్ల వ్యాపారస్తులకు, కొనుగోలుదారులకు అనుకూలంగా శుక్రవారం మేకల సంతను ఎడపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎడిపల్లిలో నిర్వహించే మేకల సంతకు జిల్లా నలుమూలలతో పాటు



పక్క రాష్ట్రాల నుండి సైతం వ్యాపారస్తులు, కొనుగోలుదారులు వచ్చే విధంగా ఎడపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రచారాన్ని ఆటో ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 5వ తేదీన మేకల సంతను బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మేకల సంత అభివృద్ధి ద్వారా గ్రామ అభివృద్ధి సైతం జరుగుతుందని అందువల్ల వ్యాపారస్తులు, కొనుగోలుదారులు, ఎడపల్లి గ్రామ ప్రజలు మేకల సంతను సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంజ శంకర్, న్యావనంది సుభాష్, మాజీ ఎంపీటీసీలు బాబా, నాయుడు పోతన్న, గంగుల అనిల్, మల్లెపూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం.యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్

**సుల్తానాబాద్,మే 26(జనంసాక్షి) :**

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో పట్టణం లోని, గాంధీనగర్ కు చెందిన స్వర్గీయ గుండేటి రాజేందర్ – గుండేటి పద్మలత కూతురు గుండేటి సారిక పుట్టినరోజు సందర్భంగా అన్నయ్య మధుసాయి పట్టణంలోని మానసిక వికలాంగులు పునరావాస కేంద్రంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తల్లి పద్మలత మాట్లాడుతూ మా కూతురు ఉద్యోగ దృష్ట్యా జర్మనీలో ఉన్నందున పాప పుట్టినరోజు సందర్భంగా 100% దివ్యాంగులకు ఈ అన్నదానం చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఇలాంటి చిన్నారులకు ఒక్కపూట భోజనం పెట్టి చూడండి అని ఆ అనుభూతి వేరే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, మీ ఇండ్లలో ఎలాంటి శుభకార్యమైన ఇక్కడికి వచ్చి, ఈ చిన్నారులకు,ఒక పూట భోజనం పెట్టి లేదా వీరికి సంబంధించిన వస్తువులు ఇచ్చి చూడండి ,మీకు ఏ విధంగా ఫలితాలు ఉంటాయో తెలుస్తుందన్నారు. దేవాలయాలకు వెళ్లి పూజలు ఎలా చేస్తామో, ఈ చిన్నారులకు సేవ చేస్తే కూడా అలాంటి పుణ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గోలి సాయిచంద్ర ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ దేశెట్టి రమేష్ సెంటర్ సిబ్బంది సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు,రైతు గోస...బిజెపి భరోసా కార్యక్రమం విజయవంతం చేయండి

**- మండల మున్సిపల్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ - కూకట్ల నాగరాజు పిలుపు**


**సుల్తానాబాద్,మే 26 (జనంసాక్షి) :** తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలను



తెలుసుకునేందుకు భారతీయ జనతా పార్టీ మూడు రోజుల రైతు యాత్రకు శ్రీకారం చుట్టిందని బిజెపి మండలఅధ్యక్షులు పందుల శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు స్పష్టం చేశారు. పెద్దపల్లి,మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపు మేరకు, నేడు మధ్యాహ్నం 2:30 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం సందర్శించనున్నారని, వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 8 మంది ఎంపీలు, 7మంది ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. సుల్తానాబాద్ మండల, మున్సిపల్,పరిధిలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో మధ్యాహ్నం 12గం.ల కు వ్యవసాయ మార్కెట్ పెద్దపల్లికి చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు,కోరారు.

## వరి కోయ్యలను కాల్చవద్దు మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి సూచన

**సుల్తానాబాద్,మే 26(జనంసాక్షి) :**



సుల్తానాబాద్ మండల పరిధిలోని రైతు సోదరులు, వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను ఎట్టి పరిస్థితు లలో,కాల్చరాదని విజ్ఞప్తి చేశారు. వరి కొయ్య లను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకర సూక్ష్మజీవులు నశిం చడంతో పాటు,నేల సారవంతత తగ్గిపోతుం దని, తద్వారా పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు.ప్రభుత్వం వరి కొయ్యల నిర్వహణకు అనేక ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులకు అందుబాటులో తీసుకోవచ్చిందన్నారు. రైతులు వరి కొయ్యలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా ఉపయోగించుకోవచ్చు లేదా పశువుల మేత,కంపోస్ట్ తయారీ వంటి అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు.రైతు సోదరులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను కాల్చకుండా వ్యవసాయ శాఖ సూచనలు పాటించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మండల వ్యవసాయాధికారిని పైడిపల్లి కోరారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో హోమాలు,పడిపూజ,అభిషేకం - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**సుల్తానాబాద్,మే 26(జనంసాక్షి) :**

ఉత్తర నక్షత్రంఅయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా, అయ్యప్ప స్వామికి అభిషేకం, పడిపూజ, హోమాలు పూజారులు గూడ రమేష్ శర్మ, సాయినాథ్ శర్మలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరీ పద్మ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలుస్వీకరించారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధి కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), డీలర్ మెరుగు వెంకటేష్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, తుమ్మ రాములు, గుండ మురళి పలువురు పాల్గొన్నారు.

## వడదెబ్బతో గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు

**- సుల్తానాబాద్ లో పెరిగిపోతున్న వడదెబ్బ బాధితులు**







**సుల్తానాబాద్,మే 26 (జనంసాక్షి) :**

అధిక ఉష్ణోగ్రతతో వడదెబ్బకు గురై సుల్తానాబాద్ పట్టణంలో ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. సుల్తానాబాద్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన మల్లారపు లింగయ్య,(64) ఇంటిలో ఉండి, గత కొంతకాలంగా ఆనారోగ్యం బారిన పడ్డారు. అధిక ఉష్ణోగ్రత వేడిమి తట్టుకోలేక మల్లారపు లింగయ్య వడదెబ్బకు గురై మరణించారు. సుభాష్ నగర్ కు చెందిన న్యాతరి మొండయ్య వడదెబ్బతో మృతి చెందారు, మూడవ వార్డుకు చెందిన తోడేటి లక్ష్మి వడదెబ్బతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాలుబజారున పడ్డాయి.నిరుపేద కుటుంబాలు కావడంతో వారి కుటుంబాలను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. అంతేకాకుండా,పలు వార్డులలో వడ దెబ్బతో పలువురు మృత్యువాత పడడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**సుల్తానాబాద్,మే 26(జనంసాక్షి) :**

మండలంలోని మంచిరామి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఎస్సీ ని మంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మీ, రిటైర్డ్ ఐపీఎస్ తిరుపతి కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో ప్రధానంగా మంచినీటి ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్టింగ్ చేయాలని, టెంపుల్ నుంచి స్మశాన వాటిక వరకు కొత్త కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిన్న ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు, కురుమళ్ళవాడలో లెవెన్ కె షిఫ్టింగ్ చేయాలని వారు కోరారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.



## మత్తు పదార్థాల నిరంతర నియంత్రణ కోసం నార్కోటిక్ జాగిలాంతో తనిఖీలు

**ఎల్లారెడ్డిపేట, మే 26, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా, పాన్ షాప్స్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగహాన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో మత్తు పదార్థాల నిర్మూలన, భద్రత చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వివోఏలు నిరసన



**ఎల్లారెడ్డిపేట, మే 26, (జనంసాక్షి) :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ఆవరణలో మంగళవారం వివోఏలు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ నిరవధిక సమ్మెలో తమకు పనిభారం తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం 20వేల వేతనాలు అందించడంతో పాటు జీవో నెంబర్ 58 సవరించాలని డిమాండ్ చేశారు. తమకు 20లక్షల భీమా సదుపాయాన్ని కల్పిస్తూ అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతలు కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చాలీచాలని వేతనాలతో పోరాటం చేస్తున్న ఐకెపి సిబ్బందిని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. ఎల్లారెడ్డిపేట మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, బిఆర్ఎస్ నాయకులు వివోఏలకు మద్దతు ప్రకటించారు. మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు వారికి లస్సి ప్యాకెట్ల్ ఇచ్చి సంఘీభావం తెలిపారు.

## సింగరేణి కార్మికుల హక్కులను తాకట్టుపెడుతున్న గుర్తింపు..ప్రాతినిధ్య సంఘులు..

**- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి..**

గోదావరిఖని, జనంసాక్షి:

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికుల సమస్యల మీద పెద్ద ఎత్తున పోరాట పోజు పెట్టి సింగరేణి వ్యాప్తంగా బస్సుజాత చేసి ఏప్రిల్ లేదా మే నెలలో సమ్మె చేస్తామని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చి కార్మికులందరినీ నమ్మ బలికించి సింగరేణి యాజమాన్యం పిలవగానే సంకనజేరి హక్కులను తాకట్టు పెట్టీ పైరవీలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.మంగళవారం స్థానిక శ్రామిక భవన్‌లో విలేకరులతో మాట్లాడారు.అలాగే ప్రభుత్వ సంఘం ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘంగా ఉండి ప్రశ్నించకుండా ఐక్య పోరాటాలకు సిద్ధమంటూనే ప్రభుత్వ యాజమాన్యాల కనుసన్నల్లో నడుస్తున్న పరిస్థితి కార్మికులు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో మెడికల్ బోర్డు ప్రారంభించామని ఈ రెండు సంఘాలు పెద్దఎత్తున ప్రచారం చేసి గతంలో అనారోగ్యం పాలైన కార్మికులకు పెట్టిన మెడికల్ బోర్డును మేమే మా ఘనతేనని చెప్పుకుంటున్న ఈ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యమనేది ఇప్పటికైనా గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు గుర్తించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తోట నరహరిరావు, ఆరేపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## దుబాయ్‌లో ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్



పెద్దపల్లి,మే 26(జనంసాక్షి) : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కం) ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (దుబాయ్) లో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు. యు.ఏ.ఇ లో టైల్ మేసన్స్, షట్టరింగ్ కార్పెంటర్, ఆర్‌సిసి వర్కర్, స్టీల్ ఫిక్సర్, స్కాఫోల్డర్, జనరల్ హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అవసరమని పేర్కొన్నారు. టెక్నికల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు( ఏ ఈ డి)1453 (సుమారు ఐ ఎన్ ఆర్ 37,800/-) జీతం, ఫుడ్ అలవెన్స్, అటెండెన్స్ బోనస్ కల్పించబడుతుందని, జనరల్ హెల్పర్ పోస్టులకు (ఏ ఈ డి)1200 (సుమారు ఐ ఎన్ ఆర్ 31,200/-) జీతం అందించబడుతుందని,అభ్యర్థులకు కనీసం 1 సంవత్సరం అనుభవం ఉండాలి ఫ్రెషర్స్ కూడా జనరల్ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, కంపెనీ వారే వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తారని, ప్రారంభ ఒప్పంద కాలం (కాంట్రాక్ట్) 2 సంవత్సరాలు ఉంటుందని,ఆసక్తి గల అభ్యర్థులు తమ నవీకరించిన రెజ్యూమేను టామ్ కం. రెస్యూమ్ ఏజీమెయిల్‌శ్రీ. కం కు పంపాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ టామ్ కం . తెలంగాణ గౌ ఇన్ సందర్శించవచ్చని, 8328602231, 9440050951 , 9440051452 ఫోన్ నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. శ్రీనివాస్
- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



పెద్దపల్లి,మే 26(జనంసాక్షి) : పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో వరి పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్ (సి ఓ), కార్బన్ డయాక్సైడ్ (సి ఓ 2), నైట్రోజన్ డయాక్సైడ్, (ఎన్ ఓ 2), సల్ఫర్ డయాక్సైడ్ (ఎస్ ఓ 2) వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని , దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియ దున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని సూచించారు. జిల్లాలో పంట అవశేషాల దహనాన్ని నిరోధించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి స్పష్టం చేశారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, శాశ్వత వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## రైతుకు డిజిటల్ కష్టాలు..

### టిఆర్ఎస్ అధ్యక్షులు కళాలి సాయగౌడ్

సదాశివనగర్ (జనంసాక్షి) వ్యవసాయంలో పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ యూరియా బుకింగ్ యాప్ క్షేత్రస్థాయిలో రైతులకు శాపంగా మారింది. స్మార్ట్ ఫోన్ల పరిజ్ఞానం లేకపోవడం, సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని సుమారు 70% మంది రైతులు యూరియా బుక్ చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని సదాశివ నగర్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కలాలి సాయ గౌడ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్న సన్న కారు రైతులు చాలామందికి స్మార్ట్ ఫోన్లు లేవు. ఒకవేళ ఉన్న ఈ యాప్ ఎలా వాడాలో తెలియని పరిస్థితి ఉంది. ఆధార్ లింక్ పట్టాదార్ పాస్ బుక్ వివరాలు ఎంటర్ చేశాక రావాల్సిన ఓటీపీలు సకాలంలో రాకపోవడం యాప్ ఓపెన్ చేయగానే నో స్టాక్ అని చూపించడంతో రైతులు గంటల తరబడి ఫోన్ల ముందే కాలం గడపాల్సి వస్తుందన్నారు. దీంతో 70 శాతానికి పైగా రైతులు ఈ డిజిటల్ విధానం వల్ల యూరియా పొందలేకపోయారన్నారు. యాప్ లో ఒకవేళ అదృష్టం కొద్దీ బుకింగ్ అయిన రైతులకు సొంత గ్రామంలోని,సొసైటీలు లేదా దుకాణాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో సుదూర మండల కేంద్రాల్లోని, స్టోర్లలో స్లాట్లు కేటాయిస్తున్నారు. దీంతో బుక్ అయిన యూరియాను తెచ్చుకోవడానికి రైతులు ఆటోలపై వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల ప్రతి యూరియా బస్తాపై రవాణా ఖర్చుల రూపంలో రూ 50 అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కంటే రవాణా కే ఎక్కువ ఖర్చవుతుందని చెప్పారు. ఈ డిజిటల్ తిప్పలు రైతులకు వద్దు అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ యాప్ విధానాన్ని పక్కన పెట్టి గతంలో లాగా పట్టాదార్ పాస్బుక్ చూపించి నేరుగా స్థానిక సొసైటీ లోనే యూరియా పంపిణీ చేసి మ్యానువల్ పద్ధతిని పునరుద్ధరించాలని లేనిపక్షంలో మండల వ్యాప్తంగా రైతుల ద్వారా వ్యవసాయ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు లింగం, మరియు సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణారెడ్డి, రైతులు గంగారెడ్డి, మహిమూద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు గోస-బీజేపీ భరోసా'ను విజయవంతం చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి పిలుపు



ఎలిగేడు,మే 26(జనంసాక్షి) : రైతుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన "రైతు గోస-బీజేపీ భరోసా" బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీ బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మధ్యాహ్నం 3 గంటలకు పెద్దపల్లి మార్కెట్ యార్డ్ కమిటీకి విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బీజేపీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం



పెద్దపల్లి,మే 26(జనంసాక్షి) : ఈనెల 30వ తారీఖున ఇందిరాపార్క్ దగ్గర జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మోలుమూరి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి తో పాటు ఉద్యమకారుల ఫోరం రామగుండం ఇంచార్జ్ నూతి తిరుపతి ,సీనియర్ కాంట్రాక్టర్ రామానుజన్ స్వేరో,సీనియర్ కాంట్రాక్టర్ మద్దెల రమేష్, మిట్టపల్లి రాజమౌళి,తిరుపతి,సతీష్ ,అనిల్ హాజరై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా నుంచి 100 పైగా మంది సభకు తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టర్స్ ఆధ్వర్యంలో 20 వాహనాలు తప్పకుండా తీసుకొస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలని అధికారులు కోరిన సర్పంచ్ చిగురు నరేష్

ముస్తాబాద్ మే 26 (జనంసాక్షి) ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్ లో ఎమ్మార్వో సహకారంతో అందర్నీ సమన్వయ పరుస్తూ వడ్ల కొనుగోలు తొందరగా పూర్తి చేయాలని హమాలి వాళ్ళకి, సొసైటీ వాళ్లకు రైతులకు మధ్య సమన్వయం చేసుకుంటూ వరి ధాన్యం తూకాలు పూర్తి చేయాలని కోరడమైనది అలాగే రైస్ మిల్ యజమానులతో మాట్లాడి అన్లోడ్ తొందరగా చేయాలని చెప్పగానే పూర్తి సహకారం అందిస్తామని ఎండి సర్వర్ పాషా చెప్పడం జరిగింది. అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ గారు ధన్యవాదాలు తెలిపినారు.

### కుటుంబాల కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



గన్నేరువరం, మే 26 (జనంసాక్షి): గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లి గ్రామానికి చెందిన కొలమద్ది సతీష్ వయస్సు (33) సం, కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాలతో మన స్తాపం చెంది ఈనెల 24వ తేదీ సాయం త్రం నాలుగు గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేయగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మృతి చెందారు. మృతుని భార్య కొలమద్ది సంతోషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఎస్ ఆర్ ఏం ఓ - కె ఎస్ ఓ ఒలంపియాడ్ పరీక్ష లలో సౌత్ ఇండియా 2వ, 3వ ర్యాంక్ సాధించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

పెద్దపల్లి,మే 26(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌నగర్‌లోని గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఎడుహంట్ ఒలంపియాడ్స్, విశాఖపట్నం వారి రాష్ట్ర స్థాయి శ్రీనివాస రామానుజం మాథ్స్ ఒలంపియాడ్(ఎస్ ఆర్ ఎమ్ ఓ ) మరియు కలాం సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్ష లలో మా పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ పరీక్షలో విశేష ప్రతిభ చూపించినారు. ఇటీవల ప్రకటించిన సెకండ్ లెవల్ ఫలితాలలో 300కు పైగా పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతూ గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 4వ తరగతి విద్యార్థిని యు. అమూల్య యోగా మరియు 7వ తరగతి విద్యార్థిని బి. నిశ్చిత సౌత్ ఇండియా లెవెల్ లో రెండవ ర్యాంక్ సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారు. అలాగే 3వ తరగతి విద్యార్థి పి. అశ్వంత్ మరియు 4వ తరగతి విద్యార్థిని హను శ్రీ సౌత్ ఇండియా లెవెల్ థర్డ్ ర్యాంక్ సాధించి,బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. ఏ. ఆధ్యా 6వ తరగతి విద్యార్థిని మాట్లాడుతూ తన అభిప్రాయం తెలిపారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ , కరెస్పాండంట్ రజని దేవి,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.






## కార్మికులను వేధిస్తున్న అదనపు కమిషనర్

# సువార్తను సస్పెండ్ చేయాలి

### సీఐటీయూ, బీఆర్‌టీయూ డిమాండ్

**కరీంనగర్ టౌన్, మే 26, (జనంసాక్షి)**

సీఐటీయూ, బీఆర్‌టీయూఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి, శానిటేషన్ విభాగం అదనపు కమిషనర్ సువార్తను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను వ్యక్తిగత పనుల కోసం ఇండ్లలో పనిచేయించుకోవడం, మానసిక వేధింపులకు గురిచేయడం, పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ పెట్టించారంటూ ఆరోపించారు.నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 22న జరిగిన దొంగతనం ఘటనలో ఓ కార్మికురాలిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు అప్పగించారని, అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఆమెకు చిత్రహింసలు పెట్టించారని ఆరోపించారు.

ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న అధికారులు కార్మికులను తమ ఇండ్లలో పనులకు వినియోగించడం దుర్వినియోగమని మండిపడ్డారు. డివిజన్లలో శానిటేషన్ పనులకు సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, కార్మికులను వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం అన్యాయమన్నారు.అదనపు కమిషనర్ సువార్త గతంలో కూడా కార్మికులను అవమానకరంగా మాట్లాడటం, చీపుర్లు అడిగితే చెట్ల కొమ్మలతో రోడ్లు శుభ్రం చేయాలని చెప్పడం, సమస్యలు తీసుకురావొద్దని హెచ్చరించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల ఇండ్లలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే డివిజన్లలో విధులకు పంపించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు. అదనపు కమిషనర్ సువార్తతో పాటు ఘటనకు బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేసే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనగాం రాజమల్లు, కవ్వంపెల్లి రవి, కాంపెల్లి పోచయ్య, మల్లేశం, శ్యాంసుందర్, గద్దం సంపత్, పొన్నం లింగయ్య, పార్నది ఎల్లయ్య, మాతంగి లక్ష్మణ్, స్వామి చంద్రకళ, దాట్ల పద్మ, రాయమల్లు జగన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ లో రైతులకు జిలుగు విత్తనాలు పంపిణీ

**సైదాపూర్ మే 26 (జనంసాక్షి)**

సైదాపూర్ మండల కేంద్రంలోని విశాల సహకార సంఘం పరిధి ఆవరణలో సబ్సిడీపై జిలుగు పచ్చి రొట్టె విత్తనాలు వరి విత్తనాలు మంగళవారం రోజున రైతులకు మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ విశాల సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి ఏవో వైదేహి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం సాగుకు ముందు భూసారాన్ని పెంపొందించడానికి, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తోంది. ఈ విత్తనాలను స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడీ రాయితీతో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ధర 2455 రూపాయలు పరిమాణం సాధారణంగా సుమారు 30 కిలోల బస్తాకు రాయితీ పోను నిర్ణీత ధరను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వసూలు చేస్తారు.కావాల్సిన పత్రాలు: విత్తనాలు తీసుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను వెంట తీసుకురావాలి. జీలుగ (పచ్చిరొట్ట ఎరువు) పంటను పొలంలో కలియదున్నడం వల్ల భూమిలో పోషక విలువలను పెంచడానికి జిగురు విత్తనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు నత్రజని శాతం పెరిగి, మంచి పంట పండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకపల్లి పల్లి సర్పంచ్ మునిపాల సునీత ఎలాబోతారం సర్పంచ్ నామిండ్ల రవీందర్ డైరెక్టర్ మునిపాల రవి ఏఎంసి డైరెక్టర్ తాళ్ల పెల్లి వెంకటేశం వెన్నంపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సారబుడ్ల రాజిరెడ్డి పోచయ్య సీఈఓ శ్రీధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గురించి మాట్లాడితే సస్పెన్షనా?: ఏఐఎఫ్‌బీ

**కరీంనగర్ టౌన్, మే 26 ( జనం సాక్షి)**




ప్రజాస్వామ్యంలో ఒక ఉద్యోగి తన అభిప్రాయం వ్యక్తం చేయడం తప్పా. రైతుల సమస్యల గురించి మాట్లాడటం నేరమా అని (ఏఐఎఫ్‌బీ) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ప్రశ్నించారు.ఆర్టీసీ డ్రైవర్ అశోక్ చేసిన వ్యాఖ్యలు, అనంతరం తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మీడియాలో కూడా పెద్ద చర్చకు దారితీసిందన్నారు. "నేను రాజకీయాల గురించి మాట్లాడలేదు" అని అశోక్ చెబుతున్నప్పటికీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ఉద్యోగం నుంచి తొలగించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, రైతుల సమస్యలను ప్రస్తావించినందుకు చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సదాశివనగర్(జనంసాక్షి)**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో సంతోష్ కుమార్ పరిశీలించారు. పనుల నిర్వహణ, కార్మికుల హాజరు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని, కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ రాహుల్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ

### కౌన్సిలర్, దూడం రజని- శ్రీనివాస్ ల చేతుల మీదుగా చీరల పంపిణీ



**సిరిసిల్ల టౌన్ మే 26 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సిరిసిల్లలోని ఆరో వార్డులో మహిళా సమైక్య సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఆరవ వార్డు కౌన్సిలర్ దూడం రజని- శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఆర్పీలైన గడ్డం లక్ష్మి, కట్ల పద్మ, శ్రీగాధ వనజ లు, మహిళా సమైక్య సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా 6వ వార్డులో ఆర్పీల చేత చీరల్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ చీరల్ని పంపిణీ చేయడం పట్ల మహిళా సమైక్య సంఘాల అధ్యక్షులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతు వేదిక వద్ద వీధి కుక్కల బెడదను నివారించాలి

### మహిళపై విచక్షణారహితంగా దాడి



ఎడపల్లి, మే 26 ( జనంసాక్షి ) :

ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాలనీవాసులపై దాడి చేస్తున్న వీధి కుక్కల బెడదను నివారించాలని 9వ వార్డు మెంబర్ కందునూరి కృష్ణవేణి శ్రీకాంత్ మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ కు వినతిపత్రం అందించారు. రైతు వేదికకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు రావడంతో పాటు కాలనీలోని మహిళలు వృద్ధులు తరచూ రైతు వేదిక నుండి వెళ్లాల్సిన పరిస్థితిని ఆయన అన్నారు. అయితే ఆ ప్రాంతంలో ఉండే వీధి కుక్కలు అటుగా వెళ్లే గ్రామస్తులపై దాడులు నిర్వహించడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రైతు వేదికను దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ విషయంలో చర్యలు తీసుకొని కాలనీవాసులను వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని కందునూరి కృష్ణవేణి శ్రీకాంత్ కోరారు.

# హెచ్‌టీ సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

### వినియోగదారులకు వేగంగా, పారదర్శకంగా సేవలు

**కరీంనగర్ టౌన్, మే 26, ( జనం సాక్షి)**

వినియోగదారులకు హెచ్‌టీ (హై టెన్షన్) 11 కేవీ, 33 కేవీ మరియు అంతకంటే అధిక వోల్టేజ్ విద్యుత్ సర్వీసుల మంజూరును వేగవంతం చేయడానికి 'సింగిల్ విండో' విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ రవీందర్ తెలిపారు. హెచ్‌టీ సర్వీసుల ప్రక్రియను మరింత సరళీకృతం చేయడంలో భాగంగా కార్పొరేట్, సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా 'హెచ్‌టీ మానిటరింగ్ సెల్' ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.11 కేవీ వోల్టేజ్ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలోని ఏడీఈ (కమర్షియల్) అధికారి పర్యవేక్షిస్తారని, 33 కేవీ మరియు అంతకంటే అధిక వోల్టేజ్ దరఖాస్తులను కార్పొరేట్ కార్యాలయంలోని ఏడీఈ (కమర్షియల్) అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు.టీజీ-ఐపాస్ పరిధిలోకి రాని హెచ్‌టీ దరఖాస్తుదారులు ముందుగా బిణనిజూటఇశ్రీ.ఇనీఎ ద్వారా అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పూర్తికాగానే ప్రత్యేక యూఐడీ నంబర్ కేటాయించబడుతుందని, ఆ దరఖాస్తులు వెంటనే సంబంధిత సర్కిల్ కార్యాలయ డాష్‌బోర్డ్‌లో కనిపిస్తాయని చెప్పారు.దరఖాస్తు నమోదైన వెంటనే ఫీజిబిలిటీ పరిశీలన, ఎస్టిమేట్ల తయారీ కోసం సంబంధిత అధికారులకు పంపిస్తారని తెలిపారు. సర్కిల్ కార్యాలయ ఏడీఈ (కమర్షియల్) అధికారులు క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలిస్తారని పేర్కొన్నారు. 33 కేవీ మరియు ఆపై వోల్టేజ్ ఎస్టిమేట్లకు కార్పొరేట్ కార్యాలయ ఉన్నతాధికారులు అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు.11 కేవీ దరఖాస్తులను పరిశీలించి ఫీజిబిలిటీ ఉన్నట్లయితే రెండు రోజుల్లోనే పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారని, సాంకేతిక కారణాల వల్ల సాధ్యంకాకపోతే సంబంధిత వివరాలను ఎస్ఎంఎస్ ద్వారా దరఖాస్తుదారునికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. 33 కేవీ మరియు అంతకంటే అధిక వోల్టేజ్ దరఖాస్తులను కూడా నిర్దేశిత సమయపాలన ప్రకారం పరిశీలించి అవసరమైన మౌలిక వసతులతో సర్వీసులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

ఈ సింగిల్ విండో విధానం ద్వారా వినియోగదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే తమ దరఖాస్తు స్థితిని ట్రాక్ చేసుకోవచ్చని ఎస్ఈ తెలిపారు. దరఖాస్తుల తాజా సమాచారం ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ రూపంలో వినియోగదారుల మొబైల్‌కు చేరుతుందని, విద్యుత్ శాఖలో పారదర్శకత మరింత పెరుగుతుందని ఆయన వివరించారు.



# లక్ష్మి ఫౌండేషన్ దశాబ్దపు ప్రస్థానం

## మాతృమూర్తి స్మరణలో అప్రతిహత సేవా యజ్ఞం

- **లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దెపెల్లి రాము సేవా తత్పరత**
- **నేటితో 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సంస్థ**

***సమాజ సేవలో అప్రతిహతంగా ముందుకు సాగుతున్న లక్ష్మి ఫౌండేషన్ తెలంగాణ నేటితో 10వ వసంతంలోకి అడుగుపెడుతోంది. మాతృమూర్తి స్మృత్యర్థం ప్రారంభమైన ఈ సంస్థ గత తొమ్మిది సంవత్సరాల్లో విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, గ్రామాభివృద్ధి వంటి అనేక రంగాల్లో అగ్రగామిగా నిలిచింది. లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త మద్దెపెల్లి రాము తన మాతృమూర్తి 11వ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృత్యర్థం ఈ సేవా సంస్థను ప్రారంభించారు. తన సొంత గ్రామం ర్యాకలదేవిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేయడంతో మొదలైన ఆయన సేవా ప్రయాణం నేడు వందలాది మందికి అండగా నిలుస్తోంది.***



**ఎలిగేడు, మే 26 (జనంసాక్షి) :** సమాజంలో పుట్టిన ప్రతి ఒక్కరూ తమ కోసమే జీవిస్తున్న ఈ రోజుల్లో, తోటివారి కష్టాల్లో తోడుంటూ, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోంది 'లక్ష్మి ఫౌండేషన్ తెలంగాణ'. మాతృమూర్తి జ్ఞాపకార్థం ప్రారంభమైన ఈ సంస్థ, విజయవంతంగా 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేటితో (మే 26) 10వ వసంతంలోకి అడుగుపెడుతోంది. ఈ పదేళ్ల కాలంలో ఎన్నో విలక్షణమైన సామాజిక కార్యక్రమాలతో ఎలిగేడు మండలం మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో లక్ష్మి ఫౌండేషన్ అగ్రగామిగా నిలిచింది.

### మాతృమూర్తికి 'సేవా' నివాళి

లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త మద్దెపెల్లి రాము తన మాతృమూర్తి 11వ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృత్యర్థం ఈ సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, పుస్తకాల పంపిణీతో మొదలైన ఆయన చిన్న అడుగు, ఒక మిత్రుని సలహాతో 'లక్ష్మి ఫౌండేషన్' రూపం దాల్చి, నేడు వందలాది మందికి అండగా నిలిచే ఒక మహా వృక్షమైంది.

### పదేళ్ల ప్రస్థానంలో ముఖ్యాంశాలు:

**విద్యా రంగానికి పెద్దపీట - స్కూల్ దత్తత:** మద్దెపెల్లి రాము తన సొంత గ్రామమైన ర్యాకలదేవిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని, స్కూల్ రీ-ఓపెన్ రోజే విద్యార్థులందరికీ ఉచితంగా పుస్తకాలు, స్టేషనరీ అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారు.

**ఆరోగ్య రక్షణ - మెగా రక్తదాన శిబిరాలు:** ప్రతి ఏటా మే 26న భారీ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, 30 నుండి 50 మంది వరకు రక్తాన్ని సేకరిస్తున్నారు. రక్తదాతలకు సర్టిఫికెట్లతో పాటు ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**పేద కుటుంబాలకు అండ:** నిరుపేద చెల్లెమ్మల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు, అర్హులైన పేద కుటుంబాలకు క్వింటాళ్ల చొప్పున (50 కేజీల ప్యాకెట్లు) సన్నబియ్యం పంపిణీ చేస్తూ ఆకలి కేకలు తీరుస్తున్నారు.

**సొంత ఊరిపై మమకారం - బస్సు సౌకర్యం:** రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తన సొంత గ్రామమైన ర్యాకలదేవిపల్లెకు మద్దెపెల్లి రాము స్వయంగా చొరవ తీసుకుని ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించి, తానే స్వయంగా ప్రారంభించి గ్రామస్తుల కల సాకారం చేశారు.

**కరోనా కష్టకాలంలో మానవత్వం:** లాక్‌డౌన్ సమయంలో వలస కూలీలకు అన్నదానం, అనాథల ఆకలి తీర్చడం, ఆపదలో ఉన్న రోగులకు, యాక్సిడెంట్ బాధితులకు ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మి ఫౌండేషన్ ప్రతి ఒక్కరికీ ఆపద్బాంధవుడిగా నిలిచింది.

**పర్యావరణం, సామాజిక బాధ్యత**

అమ్మగారి జ్ఞాపకార్థం 'స్మృతి వనం' ఏర్పాటు చేసి మొక్కలు నాటడం, వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాల నిర్వహణ, గ్రామాల్లో శ్రమదానం వంటి ఎన్నో పనులను ఫౌండేషన్ సభ్యులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, MRO ఆఫీస్ వేదికగా వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయించడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఫౌండేషన్ ముందుంటోంది.



"మాతృమూర్తిపై ఉన్న భక్తిని సమాజ సేవగా మార్చి, గత తొమ్మిదేళ్లుగా మమ్మల్ని ఆదరిస్తున్న ప్రజలకు, సహకరిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు. భవిష్యత్తులో ర్యాకలదేవిపల్లె అభివృద్ధితో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తాం."

**- మద్దెపెల్లి రాము (వ్యవస్థాపకులు, లక్ష్మి ఫౌండేషన్)**

మద్దెపెల్లి రాము నేతృత్వంలో సాగుతున్న లక్ష్మి ఫౌండేషన్ ప్రస్థానం నేడు సమాజంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పది కాలాల పాటు ఈ సేవా యజ్ఞం ఇలాగే సాగాలని ప్రాంతీయ ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# రైతాంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

- **వేములవాడలో రైతు విజ్ఞాన కేంద్రం ప్రారంభం**
- **40 ఎకరాల్లో అత్యాధునిక కేంద్రం**
- **నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు**
- **రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
- **తడిసిన ధాన్యం కొనుగోలు, పర్యావరణ రక్షణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 26 (జనంసాక్షి) :
రైతాంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడలోని సినారె కళామందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం రాజశ్రీ గార్డెన్స్‌లో వేములవాడ, సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు నూతన పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, నాణ్యమైన విత్తనం, పంటలలో సలహాలు సూచనలు ఇస్తూ శాస్త్రవేత్తలు నిరంతరం రైతు క్షేమం కోసం పాటుపడాలని కోరారు.

వేములవాడ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడే రైతు విజ్ఞాన కేంద్రాన్ని మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, సాంకేతిక సలహాలు ఒకే చోట అందేలా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతు విజ్ఞాన కేంద్రం కోసం 40 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లాకు ఒకటే కేంద్రం మంజూరు కాగా అది వేములవాడకు రావడం అదృష్టకరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడిన వేములవాడకు ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. గత రెండేళ్లలో వేములవాడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయన్నారు. ధార్మిక, కార్మిక, వ్యవసాయ రంగాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నేతన్నల కోసం యార్న్ డిపోను తీసుకువచ్చామని, మహిళా సంఘాల బలోపేతం కోసం 8 వేల వీఓ బిల్డింగ్‌లను వర్చువల్ విధానంలో సీఎం ప్రారంభించారన్నారు. నాకు రాజకీయాల కంటే అభివృద్ధే ముఖ్యం అని వారు స్పష్టం చేశారు... రైతుల సంక్షేమంపై నిజమైన హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. గతంతో పోలిస్తే ఈసారి వరి దిగుబడులు పెరిగాయని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తడిసిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే రైతులు వరి కొయ్యాలను కాల్చకుండా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ముకుందరెడ్డి, డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, రైతులు పాల్గొన్నారు.